తెరపడని నాటకం

'బుచ్చిబాబు'

★

ఆధారం—ప్రాక్ప్రాచీన గాథ.

వ్యక్తులు:

చక్రవర్తి	మూర్ఖుడు
బావగారు	పండితుడు
మంత్రి	ఉపాకన్య

[ప్రపంచ చరిత్రలో ఎక్కడైనా జరగొచ్చు; ఎప్పుడైనా జరక్క పోవొచ్చు]

చక్రవర్తి, తలని రెండు చేతులతోనూ పట్టుగుని విచారంతో సోఫాలో పడివుంటాడు. మంత్రి, భయపడుతూ ప్రవేశించి, మాట్లాడటానికి ధైర్యం తెచ్చుకుంటాడు.

'మూర్ఖుడు'—సోఫాకింద ముసుగుతన్ని పడుకునుంటాడు. ఒకటిరెండు క్షణాల నిశ్శబ్దం. సోఫాకిందనుంచి డబ్బా మోగించిన ధ్వనొస్తుంది. మంత్రి అదిరిపడతాడు.

మంత్రి: ఎ, ఎ,...ఎవరది?

[డబ్బామోత నిలిపి, బైటపడతాడు 'మూర్ఖుడు']

మూర్ఖుడు: చిన్నయసూరి మీ శాత్రవుడు—అమాత్యుడా. మీకు వ్యాకరణం రాదని యీనాడు విశదమైంది. ఎవరది అని ప్రశ్నించకూడదు. 'ఏమిటది?' అని అడగాలి.

మం: ఓరి—నువ్వా! ఆ డబ్బాచప్పుడేమిటి?

మూ: అల్లా అడగమనే నా ప్రార్థన. భయం పోయేటందుకు మీరు చేతులు నలుపుకుంటున్నారు; నేను డబ్బా మోగించుకుంటున్నాను.

మం: భయంకాదు—భార్యా వియోగంవల్ల దుఃఖసముద్రంలో మునిగిన మహా చక్రవర్తికంటబడేముందు కనబర్చవలసిన అడకువ—నమ్రత.

మూ: అవుతే నాదీ అంతే. సముద్రంలో మునిగిపోతూన్న చక్రవర్తిని 'రక్షించండోయ్' అని విన్నవించుకునే ఆర్తనాదం.

మం: చక్రవర్తి విచారంలో వున్నారు. వినోదాల కిది సమయం కాదు.

మూ: హాయిగా పడుకునేందుకు సోఫాలుంటే, ఎంతటి విచారాన్నైనా తట్టుకోవచ్చు. విచారంలో వున్నప్పుడే మనుషులకి వినోదం కల్పించాలి. అందుచేత కష్టాల్లో వున్నప్పుడు, నవ్వుతూ ఎదుర్కొనే ధైర్యం వున్న మనుషులు కావాలోయ్ అమాత్యా—కాబట్టి...

(పాటలో పడతాడు)

రాణీకోసం రాజు కాడోయ్
రాజ్యంకోసం రాజు.
రాణి మరణం, సంధ్యకాల కిరణం
మరో రాణీ అవతరణం—
రాజ్యం పోతే, రాణీ లేదు, రాజూ లేడు—
వారిని మోసే మోతగాడికే మోక్షం

(అంచేత—) మోసేటందుకు వోపికవున్న మనుష్యులు కావాలోయ్!

(చక్రవర్తి లేస్తాడు)

చక్ర: మంత్రీ, పరిహాసానికిది సమయం కాదని చెప్పండి ఆ మూర్ఖునితో. మేం దుఃఖ సముద్రంలో మునిగివున్నాము.

మూ: ఈత రాకుండా ఎందుకు నీళ్లల్లోకి దిగారు స్వామీ! మిమ్మల్ని లేవదీయకపోతే, స్వామిద్రోహం.

మం: ఛీ, పో మ్మావలకు!

మూ: సముద్రానికి అవలిగట్టంటూ లేదులెండి మరి!

చక్ర: నోరు మూయుము.

మూ: మహామంత్రుల నోరే—!

మం: మహారాజా—మరొక విషాద వార్తకూడా యుద్ధభూమినుంచి తెలియవొచ్చినది.

చ: మేము తట్టుకోగలము చెప్పండి.

మం: రాజశ్యాలకులు—కన్యకాప్రసన్నమల్లు ఖైదీఅయినారు.

చ: అయ్యో—విధి వుష్పాంగి వొక్కసారి మనమీద విరుచుకు పడినదా—! బావగారికొరకు కార్చేటందుకు కన్నీరే లేనట్లుంది మనస్థితి.

మూ: అట్లాగనడం అజ్ఞానం. కన్నీరు కార్చడానికి మేమంతా లేమూ? పన్నులంటే యిచ్చుకోలేరుగాని మీ ప్రజలు మీ రనుజ్ఞనిస్తే, నిష్పేచీగా వోగంటసేపు రోజూ ఏడుస్తూ కూర్చో గలరు.

చ: నీ అకాల వినోద ప్రకర్ష మా కోపానికి గురికానియ్యకు.

మం: రాజశ్యాలకులు శత్రువుల చేతిలో చిక్కినతోడనే మన సేనలన్నీ చెల్లాచెదరములైనవి. జయం వారిదే—మనకి వోటమి.

చ: హా...మనకి అపజయమా—!

మూ: ఇది నిజంగా ఏడవాల్సిన వార్త ప్రభూ.

చ: వో, పశువా.

మూ: బుద్ధి గడ్డితినే, మీ కొలువులో ప్రవేశించాను.

చ: నీ మూర్ఖత్వాన్ని సహించం. శిక్షిస్తాం.

మూ: మూర్ఖులకే రాజాశ్రయం, రాజసన్మానం. అందుకనే తమ కొలువులో యింత జీతం యిచ్చి నియమించుకున్నారు.

మం: నువ్వు చెప్పింది నిజమైతే నేనూ మూర్ఖుణ్ణే అవాలి!

మూ: నే నొక్కణ్ణే కాదంటే మాత్రం ఏంలాభం చెప్పండి.

మం: నీ తెలివి శ్రుతిమించు తున్నట్లుంది.

మూ: తెలివి సంగీతమైతే అట్లే అవును.

మం: తెలివి తక్కువ వాడితో తర్కమేమిటి నాకు.

మూ: నేను తెలివితక్కువ వాడినికాను. అతి తెలివిగల వాడిని. అంటే అజ్ఞానిని.

చ: నీ అజ్ఞాన జ్వాలలు మమ్మ కాలుస్తున్నాయి. ఆర్పేసి, పో—

మూ: అజ్ఞానం ఆరదు—పొమ్మంటే పోదు, స్వామీ. మీరు నిజంగా మీ బావగారికోసం విచారిస్తున్నారా? మీరూ, ఆయనా రాజ్యపాలన విషయాలలో తగవులాడుకోని క్షణం వున్నదా? ఇహ, రాణీ అంటారా! రాజుకి రాణీలు కొదవా!

చ: ఎవరురా అక్కడ? ఈ మూర్ఖుని బంధించండి.

మూ: మూర్ఖత్వాన్ని బంధించే గొలుసులు మీ దగ్గరలేవు. నేనే, దూరంగాపోయి, యథేచ్ఛగా బంధించుకుంటాను. (దూరంగా వెడతాడు)

చక్ర: మరి మన కర్తవ్యమేమిటి మంత్రీ.

మం: మీరు తేరుకోవాలి ప్రభూ. దూరప్రాంతాలలోని మన సామంతుల సేనలను రప్పించి యుద్ధసన్నాహం చేయిస్తాను. మీ గ్రహబలం నిర్ణయించడానికి పండితుల్ని రప్పిస్తాను. అనుజ్ఞ యిస్తే నే వెళ్ళివస్తాను.

చక్ర: సత్వరం వెళ్లిరండి.

మూ: రెండుగ్రహాలిక్కడే వున్నాయి — అమాత్యుడు శుక్రుడు, నేను శని—

చక్ర: వినోదకాడా, నీ ఛలోక్తులు కూడా నీ అంతటి వార్ధక్యం గలవి. యీ కష్టపరంపరతో నాకూ యీ క్షుద్రజగత్తుకీ ఏదో బంధం తొలిగినట్లయింది.

మూ: అమ్మో—దేవుడికొంప మునిగింది. ఎందుకంటారాసి మీకు జ్ఞానోదయం అవుతోంది. 'సత్-చిత్ ఆనందం' అనే ధనానికి కష్టాలు మేడమెట్లు. మీరు మొదటి మెట్టుమీద కాలు పెట్టారు. రాజు లెవరు? రాణీలెవరు? ఆదోవ, యీదోవ. ఆసందు, యీ గొంది, ఆబాట యీమార్గం, అన్నీ వొల్లకాటికే కదా!

చక్ర: నీ కింతటి పాండిత్యమూ పుస్తకపఠన వల్లనే కలిగిందా మూర్ఖుడా?

మూ: చాలా పుస్తకాలని, పఠించడంకంటె, వ్రాయడం సులువు మహారాజా. నేర్చుకోతగ్గదేదీ పఠనీయంకాదు. ఎందుకంటారా—పాండిత్యం జ్ఞానంకాదు మహారాజా—పుస్తకాల పాండిత్యం భార్య చక్కదనంలాగున, యితరుల ఆనందానికేగాని మనకోసం కాదు. అట్లాంటి పాండిత్యం, అదుగో—వొస్తున్నారే—ఆ పండితులవారిది.

[పండితుండు, మంత్రి, జ్యోతిష్కుడు ప్రవేశం]

పండితుడు: నమస్కారం మహారాజా—(మూర్ఖునికేసి చూచ కుటిలంగా నవ్వుతూ) పాండిత్యం పుస్తకాలలో గాక మరెక్కడ లభ్యమవుతుంది రాజమూర్ఖుడా?

మం: మన పండితులు చెప్పింది సత్యం. ఆయనవద్ద పెద్ద పుస్తకభాండాగారమున్నది. ఆయన అవలోకించని విజ్ఞానశాస్త్రం లేదు; అభ్యసించని కళ లేదు, చవిచూడని ఆధ్యాత్మికానుభూతి లేదు.

చ: సంతోషం. మీ పుస్తకభాండాగారంయొక్క విలువెంత?

పం: నేను లెక్కించలేదు ప్రభూ. షుమారు మూడువేల పుస్తకములు—పెర్షియా నవాబు ఆమధ్య నాకు పంపిన నాలుగు వందల గ్రంథములూ, వొక్కొక్కటి...

(వేళ్లమీద లెక్కలు మొదలెడుతూ గొణుగుతుంటాడు.)

మూ: నేను చెప్పగలను రాజా. వీరి భాండాగారం విలువ, మంత్రి పదవి.

చ: అంటే?

మూ: అంటే—ఆయన యీ గ్రంథాలన్నీ పఠిస్తూ కాలం, శక్తి, వృధా చెయ్యకుండా వాటిని లోకవ్యవహారాలకి వినియోగిస్తే యీపాటికి మంత్రివుదురు.

చ: (వికటంగా నవ్వుతూ) అంటే, అంటే, మన మంత్రిగారు, జన్మలో పుస్తకం చదివినపాపాన పోలేదనేగా—నీ చమత్కారం తాత్పర్యం...

మూ: కాదు, జన్మలో పుస్తకం చదివిన పుణ్యానపోలేదని.

(ఇద్దరూ నవ్వుతారు)

ఘం: మహారాజుకో విన్నపం—మూర్ఖుల సంపర్కంవల్ల పండితులుగూడ మూర్ఖులవుతారు. చెడ్డవారితో మంచివారి చెలిమి గురించి తమకు తెలియందేముంది! (నవ్వుతాడు)

మూ: మంచివారి స్నేహంచేసిన చెడ్డవాడు చెడ్డవాడా? లేక చెడ్డవాని స్నేహంచేసిన మంచివాడు, మంచివాడా? ముందు నిర్ణయించండి.

మం: ఇది తర్కశాస్త్రానికి సంబంధించినది—పండితులు సమాధానం చెప్పగలరు.

పం: స్వామీ తమ సెలవైతే యీ శాస్త్రానికి సంబంధించిన పుస్తకాలను తమ పఠన నిమిత్తమై పంపించగలను.

జ్యోతిష్కుడు: (సంచీలోంచి వో గ్రంథాన్ని తీసి) నా దగ్గర నే వుంది స్వామీ.

చ: చూసి, మూర్ఖునికి సమాధానం చెప్పండి.

జ్యో: పామరునివద్ద పండిత ప్రకర్షతగదు ప్రభూ, అరసికుని వద్ద కవితా గోష్ఠా!

మూ: ముసలిదాని ముందు నూతన యవ్వనపు నూగారు మీసం దువ్వడమా!

జ్యో: తమరు ఏకాంతంగా వున్నప్పుడు యీ పుస్తకం చదివి వినిపిస్తాను. తమరే విమర్శిద్దురుగాని.

మూ: నిష్పాక్షికంగా వొక గ్రంథాన్ని విమర్శించాలంటే ఆ గ్రంథాన్ని అసలు చదవకూడదు మహాప్రభో!

మం: అదెట్లా?

మూ: చదివినవెంటనే పక్షపాతబుద్ధి ఏర్పడుతుంది కాబట్టి, అసలు చదవకుండా నే విమర్శించాలి.

జ్యో: రాజా—యీ గ్రంథం మణిత్రయములోనిది. కామందక నీతిశాస్త్రం. ఇదిగో యీ చిన్నిపొత్తం (సంచీలోంచి మరో పుస్తకం తీస్తూ) దీనిపై నే వ్రాసిన వ్యాఖ్యానం.

మూ: ప్రభూ—వీరి పుస్తకాన్ని నే చదివాను. ఈ గ్రంథంలో నూతనమైనవీ, మంచివీ ఎన్నో వున్నాయి.

జ్యో: మూర్ఖుడు, సంపూర్ణంగా మూర్ఖుడు కాడన్నమాట!

మూ: మీ పుస్తకం చదవనంతవరకూ కేవలం అరసున్నగాడినే. చదివింతర్వాత పరిపూర్ణత వొచ్చింది. కాని వొక్కటే పేచీ.

చక్ర: ఏమిటది?

మూ: వీరి పుస్తకంలో నూతనమైనవి బాగాలేవు; బాగున్నవి నూతనమైనవి కావు.

జ్యో: దీనిని పశుతర్క వితర్కం అంటారు స్వామీ.

మూ: క్షమించండి మహారాజా, మంచిచెడ్డల నిర్ణయం చేసేది తర్కంకాదు—నీతిశాస్త్రం. మూర్ఖుల సంపర్కానికి విలువకట్టేది వేదాంతం. వీటికి పునాది విజ్ఞానశాస్త్రం. ఈ శాస్త్రాలన్నీ జ్ఞానభవనానికి యిటికెలు—బోధలన్నీ తాపీపనివాడు—అనగా యీ జ్యోతిష్కపండితుడు. ఇటికెలు కదలకుండా తాపడం చేసేది మరో వొస్తువుంది...

మంత్రి: అదేమిటో మాకు తెలీదనా?

మూ: క్షమించండి—ఆ వొస్తువు లేదు.

చక్ర: అంటే?

మూ: లేదంటే, అది లభ్యమవదు.

పం: అది ధనం.

మూ: కాదు, ధనంజయ పండితా.

మం: కీర్తి.

మూ: కాదు, కీర్తి కామేంద్రియ జితుడా!

మం: మరింకేమిటి నీ తలకాయ.

మూ: మీ జన్మకల్లా వొక్కసారి నిజం సెలవిచ్చారు. నా తలకాయ మీకెల్లా లభ్యమవుతుంది?

చ: అమాత్యుని తూలనాడుతున్నావు. పొమ్మావలకు.

మూ: నేను చెప్పిన వొస్తువు సృష్టిలో లేదు, బాహ్యప్రపంచంలో హుళిక్కి; స్థూలజగత్తులో మిథ్య! (దూరంగా వెళ్లి కూర్చుంటాడు.)

చ: శత్రువులబారినుండి బావగారి విడుదల ఎప్పటికి జరుగుతుందో చెప్పగలరా కర్మయోగి పండితా.

జ్యోతి: లెక్కలన్నీ పూర్తైనవి స్వామీ—శని ప్రారంభంలో కీడు చేసి తీరుతాడు—బృహస్పతి ఆరోస్థానంలో వున్నప్పుడు తప్పదు. చివరలో మేలు జరగాలి. మరి నాలుగు మాసాలకి శని ఏడులో కొస్తాడు. అక్కడనుంచి మహారాజయోగమే—

చ: నేను రాజునైయుండగా, బావగారికి రాజయోగమేమిటి—? మళ్లా శ్రద్ధగా లెక్కలు కట్టండి.

మం: (నవ్వి) రాజయోగమంటే,—అంతటి 'దశ' అని గాని, వారు రాజవుతారని కాదు.

జ్యో: అంతే స్వామీ—

చ: మన రాజయోగమే బావగారికీ పట్టుకుంటుందా—?

జ్యో: తప్పక పట్టితీరుతుంది ప్రభూ.

చ: అవుతే శని, ముందూ చివరాకూడా; కీడుచేస్తున్నాడన్నమాటేగా!

మం: అదెట్లు ప్రభూ?

చ: నాకు పట్టిన రాజయోగమెట్లాంటిదో, మీరు చూస్తూనే వున్నారుగా. భార్యావియోగము;-బావగారు శత్రువుచే జిక్కినారు; ప్రజలలో అరాజకము; ఎక్కడచూసినా తిరుగుబాట్లు. కోశాగారములు నిండుకున్నవి. అనుచరులు, వొక్కొక్కరే, ఎండిన ఆకులవలె యుద్ధభూమిలో రాలిపోతున్నారు.

మూ: (దూరంగా వుండే) ఉన్న వొక్క శ్రేయస్కామీ వాక్బంధంలో వున్నాడు.

చ: మూగవాడా—నువ్వు మాట్లాడవొచ్చు.

మూ: మీ రాజ్యంలో, మీకు పట్టిన శని, మీ ప్రజలందర్నీ పీడిస్తోంది స్వామీ. శనివల్లనే, మూగవాళ్లుకూడా, అంకెళ్లు పడి పోయ్యేటట్లు మాట్లాడే యోగం పట్టింది.

చ: ఈ రకం రాజయోగమే బావగారికీ పడుతోందా.

జ్యో: కాదు మహారాజా—మహారాజుల కష్టాలు మిగతె ప్రజల కష్టాలవంటివికావు.

మూ: రాజులకి పట్టే 'శని' 'రాజ శని'

మం: నోరుమూయుము.

మూ: రాజుగారి యాజ్ఞ నోరుతెరవమని—మంత్రిగారు మూయమని. ఎవరిమాట శిరసావహించను. కర్మయోగి పండితా—వా నోట్లో శని వుందా, చెప్పండి.

జ్యో: నువ్వే శనివి—నీ నోట్లో వుండడమేమిటి?

మూ: ఇహ నేం!—మిమ్మల్ని పట్టుగుంటా—

[వొచ్చి, కర్మయోగి కాళ్లు గట్టిగా పట్టుకుంటాడు.]

మం: వొదులుము—

చక్ర: ఛీ, మూర్ఖుడా—పండితులవారి పాదాలమీద పడతావెందుకు?

మూ: నేను మూర్ఖుణ్ణికాను. శనిని. పండితులవారి పాదాలకి శని పట్టింది. నేనేం చెయ్యను. నాలుగు మాసాలవరకూ, ఆగో స్థానంలోకి రాను. అంతవరకూ యింతే. మీ బావగారికీ వీరికీ వొకేసారి విమోచన జరగాలి.

జ్యో: ఇదేమి కర్మ!

మూ: ఇది కర్మయోగి కర్మ.

పండి: శనిని వొదిలించే మార్గంకూడా వున్నది మూర్ఖుడా.

చక్ర: ఆ మార్గమేమిటో చెప్పండి. మా బావగారికి పట్టిన శనిని వొదిలిద్దాం.

పండి: తమకి తెలియందేముంది. దానాలివ్వాలి ప్రభూ.

చక్ర: ఏమి దానాలు.

పండి: గోదానం

జ్యో: భూదానం.

మం: సువర్ణదానం.

మూ: ఆ దానాలన్నీ మామూలు ప్రజకి పట్టిన శనిని వొదిలించడానికి. మహారాజుల శనికి వేరే దానం కావాలి.

చ: ఏమిటది—?

మూ: పండితులవార్నే చెప్పమనండి స్వామీ—

జ్యో: నా కాళ్లు విడిచిపెట్టు—చెప్తాను.

పం: మూర్ఖుని తాత్పర్యం, జ్ఞానదానం ఇవ్వాలని కాబోలు.

చ: జ్ఞానదానమేమి?

మం: గ్రంధాలు—మతగ్రంధాలు, వేదాంతగ్రంధాలు దానమివ్వాలని కాబోలు.

మూ: ఇవ్వడం కాదు, స్వామీ—యీ జ్ఞానదానాలు మీరు పుచ్చుకోవాలి—మీదగ్గరున్న వాటినే యివ్వగలరు గాని, లేనివాటిని ఎట్లాగిస్తారు?

మం: చక్రవర్తికి జ్ఞానం లేదనా నీ తాత్పర్యం! ఎంత సాహసం? ఎంతటి అపచారం. మహారాజా—ఇతనిని శిక్షించాలి.

మూ: అజ్ఞానానికి మించిన శిక్ష లేదు. అజ్ఞానుల భవనంలో కూలిపనికంటె మించిన శిక్ష లేదు.

చ: ఛీ, పలుగాకీ. మేం అజ్ఞానులమా? మంత్రీ, ప్రపంచంలోవున్న విజ్ఞానాన్నంతటినీ మన భవనానికి తెప్పించండి.

మం: ప్రభూ, అది అంత సులువైన పని కాదు. విజ్ఞానాన్నంతా కొన్ని లక్షల గ్రంధాలలోగాని సేకరించటం జరగదు.

మూ: పైగా జ్ఞానార్జనవల్ల వీ భోగభాగ్యాలని మీరు పొందలేరో, వాటిని నిరసించడానికికూడా విజ్ఞానం తోడ్పడుతుంది స్వామీ.

చ: ఈ వినోదాలు లేకపోతే, జీవితం యింత దుర్లభంకాదు. ఎవరురా అక్కడ, (చప్పట్లుకొట్టి) ఈ మూర్ఖుని బంధించండి. (మూర్ఖుడు దూరంగా పారిపోయి, మోమూల నక్కుతాడు)

మంత్రి: యిది నా ఆజ్ఞ, పండితుల్ని నియమించి లోకంలో వున్న జ్ఞానాన్ని గ్రంధాలలో యిమిడ్చి నా పఠన నిమిత్తమై తెప్పించండి.

పం: అమ్మయ్యో! కొన్ని సంవత్సరాలు పడుతుంది ప్రభూ.

చ: పట్టనివ్వండి—మీరు పండితబృందానికి ఆధిపత్యం వహించండి.

మూ: (మూలనుండి) ధనంజయ పండితా!

మం: ఆ పుస్తకాలకోసం దేశాటనం...

పం: పదిపదిహేను సంవత్సరాల వ్యవధి...అనేక కొండల ఏనుగులు, వొంటెలు,

చక్ర: పొండి—మారుమాటాడక పొండి—మీ యిష్టం వొచ్చినవాటిని తీసుకొండి. జ్ఞానాన్ని సంసిద్ధం చెయ్యండి.

మం: ప్రభూ, యీ గ్రంథసేకరణకి కావల్సిన ధనం... (గొణుగుతాడు).

మూ: (దగ్గరగా వొచ్చి) స్వామీ, యీ మూర్ఖుని దొక సలహా. ప్రజలపై పుస్తకాల పన్నొకటి విధించండి—ఒక్కొక్క పుస్తకం చదవాలంటే, ప్రతి వ్యక్తీ ప్రభుత్వానికి కొంత సుంకం చెల్లించాల్సి వుంటుందనండి.

మం: దానివల్ల ప్రజలు చదవడం మానేస్తారు. మనకి డబ్బెట్లా వొస్తుంది?

మూ: వెర్రిమంత్రీ. చదవనివారిపైగూడా, చదవని ప్రతి పుస్తకానికీ వొక సుంకం వుంటుందనండి. అట్లా చదవనివారు, ఆ పుస్తకాన్ని ప్రభుత్వానికి స్వాధీనం చెయ్యాలని చాటించుదాము. రాజభవనం లోకంలోని పుస్తకాలతో నిండుతుంది.

చ: చక్కటి యోచన. ఓరి మొద్దూ—నీకేం బహుమానం కావాలో కోరుకో.

మూ: నాకా స్వామీ? నా కొక్కవల్సింది మీ రివ్వలేరు.

చ: ఇవ్వగలం. ఇది మా వాగ్దానము.

మూ: నా కొవాల్సింది తృష్ణ—అంటే, ఆకలి, ప్రభూ...

చ: (వికటంగా, నుక్క తిప్పుకోకుండా నవ్వుతాడు)

[మంత్రి, పండితుడు, జ్యోతిష్కుడు, వెడతారు]

మూ: చవిచూచి తెన్నో రుచుల

పటికబెల్లం, తేనె, చక్కెర;
అన్నిటికంటె మధురమైనది, ఆకలి;
పశువులకు పెట్టు పటికబెల్లం;
పాపకట్టు, చక్కెర,
తేనె త్రాగును, కన్య.
నే నాకలితో నిశ్చింతగా నిర్జీవినయ్యెద.

[తెర సగం జారుతుంది. మూర్ఖుడు పాడుకుంటూ నిష్క్రమిస్తాడు. తెర మరికొంచెం దిగి, మెల్లగా పైకి లేస్తుండగా, ఉషా కన్య నాట్యంచేస్తూ ప్రవేశిస్తుంది.]

ఉషా: ఇస్, అబ్బ, నేను నర్తకిని—రాణీ నెట్లాగవుతాను?

చక్ర: (వెనకనుంచి సంభ్రమంతో) నాట్యంచేస్తూ, సింహాసనంపైకి చేరుకుని కన్నుల కదలికతో లోకంలో ధర్మస్థాపనచేసి, పెదవుల చలింపుతో అజ్ఞానాన్ని అంతంచేసి, ఆనందంలో సృష్టిని, నిద్రపుచ్చగల ఉషారాణివి నీవే సుమా.

ఉ: నాకొక్కటి తెలీడంలేదు. ఇంతకీ నే రాణీనా కానా?

చక్ర: అమాయకత్వం యింత అందమైంది గనక నే ఆ మూర్ఖునికి రాజాదరణ లభించింది.

ఉ: అసలర్థం కావటంల్లా!

చక్ర: మందమతీ, ఎక్కడకి? (చప్పట్లుకొట్టి) ఉషాకన్యకో సందేహం—రాణీ అవుతుందా అని.

మూ: మీరు రాజైతే ఆమె అట్లాగే రాణీ అవుతుంది ప్రభూ.

ఉ: అదేమిటి అట్లాగంటాడు మొద్దు.

చక్ర: ఛీ, అల్పుడా, నేను రాజు కానంటావా!

మూ: ఎవరు రాజు, ప్రభూ?

చక్ర: సమాధానం నువ్వే ఇడు.

మూ: ప్రజల్ని పాలించేవాడు.

చక్ర: నేను పాలించటంలేదా?

మూ: అది తమకి తెలియాలి—ఎవరు రాణీ?—రాజుని పాలించేది.

ఉ: భలే భలే—అవుతే నే రాణీ నే—నే రాణీని...(సంతోషంతో నాట్యంలోకి దిగిపోతుంది. చక్రవర్తి సోఫాలో పడి కళ్లు మూస్తాడు.)

మూ: (పాడుకుంటూ దూరంగా వెళ్ళి కూర్చుంటాడు)

మహారాజుల మైకం
రాణులకోసం మైకం

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

(స్థాపితం - 1923) : : (షెడ్యూల్డు బ్యాంకు)

ప్రధానకార్యాలయం - మచిలీపట్టణము

చెల్లింపబడిన మూలధనము
మరియు రిజర్వులు రు. **37,03,000**
డిపాజిట్లు (1-2-1954 నాటికి) **5,50,00,000**
అమలులోనున్న వ్యాపార మొ॥ **6,80,00,000**

మద్రాసులోని శాఖలు (మించినవి)

(1) 322-23, లింగిచెట్టివీధి, మద్రాసు-1.
(2) 77, కచేరి వీధి, మైలాపూరు, మద్రాసు-4.
(3) 87, త్యాగరాయరోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసు 17.

కర్నూలు ఆఫీసులు

(1) 1/9, మెయిన్ బజారు, పేట.
(2) లెజిస్లేచరు సెక్రటేరియట్ భవనము (ఈ పే ఆఫీసు సెషన్సు జరుగుచున్నంతకాలము తెరచియుంచబడును.
మరియు ఆంధ్రరాష్ట్రమంతటా, బళ్ళారి పట్టణంలోను బ్రాంచీలు, సబ్ ఆఫీసులు కలవు.

డైరెక్టర్ల బోర్డు

శ్రీ శ్రీమంతు రాజాయార్లగడ్డ శివరామ ప్రసాద్ బహాదూర్, చల్లపల్లి రాజాసాహెబ్ (చైర్మన్), శ్రీ జల్లు మాణిక్యాలరావుగారు (డిప్యూటీ చైర్మన్), శ్రీ తాడేపల్లి శ్రీరాములుగారు (మేనేజింగు డైరెక్టరు), శ్రీ పిల్లారిశెట్టి పార్థసారథి నాయుడుగారు, శ్రీ పాలకుర్తి శోభనాద్రిగారు, శ్రీ దంటు సూర్యారావుగారు, శ్రీ దారా విశ్వేశ్వరరావుగారు, శ్రీ కంచర్ల సుబ్రహ్మణ్య దత్తుగారు, శ్రీ మద్ది సుదర్శనముగారు, శ్రీ రేపాక సత్యనారాయణ మూర్తిగారు, శ్రీ బచ్చు వెంకటేశ్వర్లుగారు.

లండను ఏజెంట్లు: బార్క్లేస్ బ్యాంకు లిమిటెడ్, చీఫ్ ఫారిన్ బ్రాంచి, 168, ఫెన్‌చర్చిస్ట్రీట్, లండన్ ఇ. సి. 3.

సేవింగ్సు డిపాజిట్లు నూటికి సంవత్సరమునకు రు. 2-8-0 వడ్డీ చొ॥ నెలవారి నిలువలమీదను, కరెంటు డిపాజిట్లు నూటికి సం॥నకు రు. 0-8-0 చొ॥ రోజువారినిలువలమీదను అంగీకరించబడును.

ఫిక్సుడు డిపాజిట్లు ఆకర్షణీయమైన వడ్డీరేట్లకు
3, 6, 9, 12, 24 మాసములకు అంగీకరించబడును.
మూడు సంవత్సరముల క్యాషు సర్టిఫికెట్లు
100 కి రు. 89/-చొ॥ యివ్వబడును.
బంగారు వస్తువులమీద, గవర్నమెంటు పత్రములమీద, బులియను మరియు తదితర ఆహార దినుసులమీద అప్పులు యివ్వబడును.
భద్రతకు వస్తువులు తీసుకోనబడును.
చెక్కులు, హుండీలు వసూలు చేసిపెట్టబడును.
ఫారిన్ ఎక్స్ఛేంజి సహా అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారములు చేయబడును.

ఏలేశ్వరపు రామచంద్రమూర్తి,
ఎం. ఏ., సి. ఎ. ఐ. ఐ. బి., జనరల్ మేనేజరు.

తీరని చందం, ఆరని అందం
అణా కానీ ఆనందం
వల్లకాటిలో బ్రహ్మానందం
మహారాజుల మైకం.

[ఉషాకన్య దూరంగా మరో సోఫాలో వాలిపోతుంది]

[మెల్లగా మంత్రి ప్రవేశిస్తాడు]

మం: (మెల్లగా) మహారాజా.

చ: ఎవడురా నా ఆనందాన్ని ధ్వంసం చేసిన దుర్మార్గుడు?

మం: ఆ నిర్భాగ్యుణ్ణి నేను ప్రభూ. పండితులు తమరు కోరినట్లుగానే గ్రంథాలు తెచ్చారు.

ఉ: (మైకంతో) గంధం...గంధం...గంధమైతే వొళ్లంతా పూసుకుంటా.

చ: గ్రంథాలేమిటి, గంద్రగోళమేమిటి?

పం: (బైటపడి) మహాప్రభూ, పదేళ్లు కష్టించి, ఐగువందల పండితులం దేశదేశాలు తిరిగి, ప్రపంచంలో విజ్ఞానాన్ని సేకరించి తమ పఠన నిమిత్తమై తమరు కోరినట్లుగా తెచ్చివున్నాను.

చ: ఎక్కడ? ఏవి?

మం: ఇటు దయచెయ్యండి.

చ: ఇదేమి పరిహాసం—అది ఒంటెలగుంపు. దాని వెనక—ఏనుగులు...

పం: వాటిమీద వున్నవే గ్రంథాలు మహారాజా.

చ: (వికటంగా నవ్వి) పిచ్చి పండితుడా—అవి చదవడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో, మీరిద్దరూ లెక్కలు కట్టి చెప్పండి. రోజుకి వొక గ్రంథం చప్పున, సంవత్సరానికి మూడు వందల అరవైనాలుగు...లెక్కలు కట్టండి...(నవ్వుతూ) తెలివిహీను డెక్కడ?

మూ: మూర్ఖత్వమిందుగల దందులేదను సందేహము వలదు చక్రి, ఎందెందు వెదకిచూచిన అందందే గల దజ్ఞానం. నేను ఆదర్శమైన శుంఠనే నంటారా ప్రభూ?

చ: ఫరవాలేదు—దోవలో పడుతున్నావు. అజ్ఞానాన్ని తొలిగించగలదేది?

మూ: ఆ ప్రశ్న అజ్ఞానాన్న డగడంకంటె మించిన అజ్ఞానం ఏది ప్రభూ?

చ: ఈమాత్రం తెలీదా. (విరగబడి నవ్వుతాడు)...ఉషాకన్య...ఓయి ఖాళీ మెదడూ—తినని రాణిని చెయ్యనేమో అన్న సంశయంవల్ల నన్ను విడనాడిపోతానన్న స్త్రీకి నీ సమాధానం ఏమిటి?

మూ: ఈ అజ్ఞాన చక్రవర్తి బ్రహ్మచారిగా వుంటాడు ప్రభూ.

చక్ర: (ఇంకా నవ్వుతూ) నువ్వు వాంఛించిన స్త్రీ నిన్ను పరిత్యజించినప్పుడు, నువ్వు దుఃఖంతో భగ్నహృదయుడవై మరణించవా?

మూ: తప్పకుండా మరణిస్తాను—ప్రభూ, నలభైఏండ్ల తర్వాత.

చక్ర: స్త్రీ ప్రేమతో నీకంతటి వినోదం కలిగిందా! ఇదుగో. నువ్వు పెండ్లి చేసుగుని తీరాలి—ఇది నా ఆజ్ఞ.

మూ: ఏమిటి స్వామీ యీ దురంతం...మిమ్మల్ని త్యజించిన స్త్రీని నాకెందు కంటకడతారు.

చక్ర: ఛీ—పశువా...

[లెక్కలు కట్టడం ముగించి, పండితుడు, మంత్రి దగ్గరగా వస్తారు.]

పండి: ప్రభూ. మీరు చెప్పినప్రకారం, పదిసంవత్సరాలకు మూడువేల నాలుగువందల అరవై గ్రంథాలు చదవగలరు.

చక్ర: ఇస్...ఉష సౌందర్యంలో పవ్వళించింది.

మం: ఒక వొంటెపైననే, ఐదారువేల గ్రంథాలున్నాయి.

మూ: గ్రంథం, గ్రంథం...అనడం ఎందుకు? పుస్తకం అనలేరు?

ఉష: గంధం, గంధం...ఏదీ నా వొంటికి పూసుకుంటా...

చ: ఈ గ్రంథాల ప్రస్తావన ఉష కానందం కల్గించింది. మంత్రి,—మీ లెక్కలప్రకారం, నేను వెయ్యి జన్మలెత్తినా యీ గ్రంథాలు చదవడం పూర్తవదు. అందుచేత పండితులను వినియోగించి, యీ విజ్ఞానాన్ని క్లుప్తీకరించి, వొక వెయ్యి గ్రంథాలలో యిమిడ్చి తీసుకురండి...

పం: చిత్తం. (వెడతారు)

చ: ఎవరు పరిచారిక...గంధం తీసుకురా...ఉషా...మంచులో పరువెత్తిన కుందేలువోలె నాట్యం చెయ్యి.

[నాట్యం చూస్తూ చక్రవర్తి కళ్ళుమూస్తాడు. ఉష కొన్ని క్షణాలలో సోఫామీద వాలిపోతుంది. మూర్ఖుడు పాడుకుంటూ వెళ్ళి మూలగా కూర్చుంటాడు.]

మూ: మహారాజుల మైకం.
మహారాజుకి రాణీవాసం.
ప్రేమకి కారాగారం—
పారావానికి పరిహాసం...
నెత్తురు కక్కిన త్రాచుపాములు,
తారల కోరపెదవులు.
అవి బంధించిన విజ్ఞానం, విజ్ఞానం,
కళ్లల్లో అంధత్వం
కాంచనిదే అంతిమ అజ్ఞానం...

[తెర మెల్లగా దిగి, వెంటనే లేస్తుంది. చక్రవర్తి సోఫాలోనే పరుంటాడు. మూర్ఖుడు మూల నిద్రపోతూంటాడు. ఉష కుర్చీలో పవ్వళిస్తుంది—నెత్తిమీద కిరీటం వుంటుంది. రాజశ్యాలకుడు, ప్రసన్నమల్లు ప్రవేశిస్తాడు.]

ప్రసన్నమల్లు: మనకి సంపూర్ణవిజయం సమకూరింది మహారాజా—లేవయ్యా బావా...శత్రు సేనలు పలాయితములైనవి...

బంగారము, రత్నాలు, మణులు, ఆహారపదార్థాలు, వీటితో మన కోశాగారములు నిండినవి.

చ: ఎవరు? ప్రసన్నమైతిరా బావగారూ. మనకీ విజయం ఎవరివల్ల సమకూరినదో!

ప్ర: మనవల్లే—అనచ్చు.

చ: అదెట్లా. మీరు బంధితులైతిరి గా.

ప్ర: మనం బంధితులం కావడంవల్లే. ఇంత పెద్దఘటం శత్రువుల చేతులో చిక్కిందా. నన్ను విడిపించాలంటె, మరో అంతటి పెద్దఘటం శృంగార వినోదాలకి వీడ్కోలు చెప్పి, శత్రువుల్ని చండాడడం జరిగింది.

చ: పోనీ, ఆ ఘనకార్యం ఎవరిది?

ప్ర: నాచేత ఎందుకు చెప్పిస్తావయ్యా...

చ: మంత్రిగారిదేనా...శుభవార్త. మిమ్మలను, ఫలానా వుపరాజ్యాలకి ప్రభువుగా నియమిస్తున్నా, మిగిలిన ఫలానా రాజ్యాలకి, మంత్రిగారిని, నియమిస్తున్నా... నాకు యీ వుపరాజ్యాలపేర్లు జ్ఞాపకం లేవు.

ప్రసన్న: మనకీ జ్ఞాపకం లేవు.

మూ: (లేచి) అంతకంటె శుభవార్త. ఫలానా చక్రవర్తీ, నేను వివాహం చేసుగుంటున్నాను. పదేళ్లక్రితం తమరు ఆజ్ఞాపించారు. ఇప్పటికి నిశ్చయించుగున్నాను. శత్రువుల సేనాని పుత్రిక నన్ను వలచింది. పొరబాటు. నేను వలచాను, వలలో చిక్కుకున్నాను.

చక్ర: తొందరపడకు వికల బుర్రా! ఆమె ప్రేమని పరీక్షించి మరీ చేసుకో. ఉషాకన్య నన్ను పదిసంవత్సరాలు పరీక్షించింది. ఆమె రాణీ అయింది. నీ ప్రియురాలి పేరు?

మూ: సంధ్యా కన్య.

ప్ర: అబ్బా! చూస్తివా పతితుడా. ప్రేమ మూర్ఖత్వాన్ని కూడా జయించగలదు.

మూ: మూర్ఖత్వాన్ని కూడా కాదు ప్రసన్నంగారూ, మూర్ఖత్వాన్నే.

ప్ర: అవతలకి పో, తుచ్ఛుడా!

మూ: పోయి, సంధ్యని వెదుకుతాను,

ప్ర: బావగారు...ఆస్థాన పండితులు, అమాత్యులు, వేంచేశారు.

చ: ప్రవేశపెట్టకండి. ఉషారాణీ...

ఉ: ఎవరు?

చ: నేనే?

ఉ: ఎందుకు?

చ: మేం రాచకార్యాలలో నిమగ్నులం కానున్నాము. మీరు శయ్యామందిరంలోకి నిష్క్రమించరాదు?

ఉ: నాకు బద్ధకంగా వుంది. మీరే అక్కడికి పొండి.

ప్ర: అన్యాయం మహారాణీ...

ఉ: ఇది మీకెందుకు?

ధాతువర్ధని

శుక్లనష్టమునకు ప్రశస్తమైనది. కాళ్లనొప్పులు బలహీనత, గుండెదడ, మేహములు, నిక్కాక, అతిమూత్రము మొ॥ ఖండించి ఇంద్రియమును వృద్ధిపరచి అధిక సంభోగ శక్తినిచ్చును. సీసా రు. 4-12-0. వి. పి. రు. 0-14-0.

అబలసుధ

స్త్రీల కుసుమ వ్యాధులు, అకాల బహిష్టు, ఋతుబద్ధము, ఋతుశూల, ఒడలు నొప్పులు, తలనొప్పి, గుండెదడ, కాళ్లులాగుట, మనస్థిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టీరియా మొదలగునవి హరించును.

సీసా రు. 3-0-0. వి. పి. రు. 0-14-0.

అమృతప్రాస

సవామేహములు, మేహపొడలు, జిల-కీళ్ళనొప్పులు, నడుము నొప్పులు, కాళ్ళు చేతులు మంటలు, తిమ్మెరలు మొదలగునవి హరించి, రక్తశుద్ధి చేసి వృద్ధి చేయును.

డబ్బా రు. 3-8-0. వి. పి. రు. 0-14-0.

ఇండియన్ మెడిసన్ హౌస్

లక్ష్మీటాకీసు రోడ్డు : : విజయవాడ-2.

'సుప్రసిద్ధపుత్తూరువైద్యము'

అన్ని విధములైన ఎముకలు విరుగుట,
కీళ్లు తొలగుట మొదలగువాటికి
గ్యారంటీ ఉచిత చికిత్స.

ఆర్యా!

ఎముకలు విరుగుట, కీళ్లు తొలగుట మొదలగువాటికి "పుత్తూరు వైద్యము"ని ప్రసిద్ధికెక్కిన చికిత్స మా వంశపారంపర్యముగా చేయబడు విషయము అందరికి తెలిసినదే! మాకు యెచ్చటను బ్రాంచీలు లేవు. నేను, నా సోదరుడు యస్. గంగరాజు తప్ప మాకెచ్చటను శిష్యులు లేరు. మా ఆసుపత్రిలో చికిత్సార్థమై రోగులుండుటకు అన్ని వసతులు కల్పించియున్నాము.

చిరునామా:- రాచెపాళెము
(పుత్తూరు రైలుస్టేషన్‌కు మైలుదూరం)
పుత్తూరు పోస్టు, చిత్తూరు జిల్లా.
తంతి విలాసము:
'Bone-Setter,' Puttur (Regd)

ఇట్లు
పుత్తూరు వైద్యులు
యస్. మార్కండేయరాజు
(కీ. శే॥ యస్. సుబ్బరాజుగారి తమ్ముడు)

చ: అక్కడ ఏకాంతంగా వుండొచ్చు. సంగీతము, నాట్యము, వినోదములు, అక్కడ ఏర్పాటవుతున్నాయి.

ఉ: నేను వెళ్లలేను. అవన్నీ యిక్కడే ఏర్పాటుచెయ్యండి.

చ: ఏమిచెయ్యడం ప్రసన్నమల్లూ? (ప్రసన్నమల్లు చెవులో ఏదో చెబుతాడు)

[చక్రవర్తి చప్పట్లు కొడతాడు]

మూ: ఉషారాణీ, మీరు కోరిన వినోదాలు యిక్కడే ఏర్పాటవుతాయి. మీరు వెళ్ళకండి.

ఉ: నాకు వచ్చావు—ఏవీ వినోదాలు?

మూ: అదుగో మంత్రివర్యులు, పండితులు—వారిక్కడ గణితశాస్త్రపఠనం సల్పుతారు. లోపలికి రండి స్వామీ.

[వొస్తారు.]

ఉ: అంటే ఏమిటి?

మూ: (ఒక పుస్తకం తీసి చదువుతూ) మూడుమూళ్ళు తొమ్మిది; మూడు నాలుగులఁపన్నెండు; మూడైదుల పదిహేను. మూడేళ్లెంత?

ఉ: (లెక్కలు మొదలుపెడుతుంది) ఏమో బాబు, ఇదేం వినోదం?

మూ: ఇవన్నీ చక్రవర్తిగారికి నేర్పుతారుట; తరవాత చక్రవర్తిగారు మీకు నేర్పుతారు.

ఉ: ఎందుకు?

మూ: బ్రహ్మదేవుణ్ణి అడగండి ఆ ప్రశ్న.

ఉ: అవుతే నే వెళ్ళిపోతాను.

మూ: అంత సులువుగా వెళ్లనివ్వము. మీకు కసితీరా బాగా జ్ఞానం బోధించిగాని విడిచిపెట్టము.

ఉ: అమ్మో—నే వెళ్లిపోతాను.

ప్ర: లెక్కలంటే ఉయ్యాలా వూగటం అనుకున్నారా?

మూ: ఉరి తీయించడం అనుకున్నారా? తొమ్మిదేళ్లెంత?

ప్ర: బావగారూ, రాణీగారి సమక్షాన మీరు గణితశాస్త్ర పారాయణ సల్పగలిగితే, మీరా శాస్త్రాన్ని అభ్యసించే అర్హతే లేదంటాను.

మూ: కారాగారంలో ప్రసన్న మల్లయ్యగారు కొత్తచీకటి తెలివిని తెచ్చుకున్నారే. స్త్రీ సమక్షంలో శాస్త్ర పఠనానికి సిద్ధపడిన మీరెంత తెలివిహీనులో మరిచారా?

ప్ర: బావగారూ, యీ మూర్ఖుని బంధించండి—నేను ఫలానా వుపరాజ్యానికి అధిపతినన్న విషయం మరిచినట్లున్నాడు.

మూ: తమరు యిన్నాళ్ళూ అబలా ప్రదేశాని కధిపతులు; అది బ్రహ్మచారుల స్వర్గం. నేనూ బ్రహ్మచారినే, మీపాద సేవకుణ్ణి; ఏల యీ మనఃకాఠిన్యం?

పం: స్వామీ—విజ్ఞానాన్ని, మీరు కోరినట్లుగా వెయ్యి గ్రంథాలలో సేకరించి తెచ్చాము.

చక్ర: వెయ్యి గ్రంథాలే—

ఉ: నాకో వెయ్యి వజ్రాలు కావాలి—కిరీటంలోకి.

చక్ర: వొకొక్కక్క గ్రంథంలో ఎన్ని పుటలు.

మూ: ఒకొక్కక్క బుర్రలో ఎన్ని పెండ్రుకలో ఎవరికెరుక?

పం: కొన్నింటిలో వెయ్యి, మరికొన్నింటిలో రెండువేలు.

మూ: ఒకొక్కక్క పుటలో ఎన్ని వాక్యాలు?

పం: (లెక్కలు మొదలెడతాడు)

ఉ: నాకోపం వొచ్చింది.

చ: ఎందుకు ఉషా.

ప్ర: యుద్ధంలో జయించి వొచ్చాము. హాయిగా వినోదించక, యీ పుస్తకాల గొడవేమిటని.

మం: ఆ ఏర్పాట్లాన్నీ నే చూస్తాను. ముందు యీ పండితుల వార్ని బహూకరించి.—

మూ: ఒక్క పుటలో ఎన్ని పంక్తులో చెప్పలేని యీ గణిత శాస్త్ర కోవిదుడికి సన్మానమా—!

ప్ర: బాగా అడిగావు, ఆరిపోయిన బాణసంచా గాడా.

పం: కొన్ని పుటలలో, నలుబదిఏడు, మరికొన్నింటిలో—

ఉ: నే విహారానికి పోతున్నా...

మూ: నేనూ వీకిపోతున్నా...

చ: నీకేమిటి నీ తలకాయ!

మూ: విహారానికి పొట్టి—ఇది వేగిరంయుగం; విపులీకరణకి టైం లేదు.—అనగా తావులేదు. ఉ. వీకి రా. 'యు' అనంతరం వి. ఉత్సవం. 'ల్పుదాం' 'ట్యం' 'నం' 'సరగమ పదనిసా' 'జగణం' 'రగణం' 'లం' కొదహానం...

ఉ: (నవ్వుతూ వెడుతుంది) స్తున్నా. రీటంలో వె జ్రాలు ...వాలి. రా, రాజా...

చక్ర: 'స్తున్నా' ఉ, దాం, మిద్దాం.

మం: ఇదెక్కడి కర్మ.

పం: మరి యీ గ్రంథాలు...

ప్ర: థాలు. ద్రంలో వెయ్యండి. నేనూ పోతున్నా... జయభే...నిస్తా...డాం, డాం...'జాం', 'జాం'

మం: మహారాజా—విజ్ఞానానికి స్వస్తేనా?

చక్ర: ఆనందసాగరంలో వున్నాము. మాకిప్పుడు వ్యవధిలేదు. రోజుకొక పుట చప్పున, వెయ్యి గ్రంథాలు చదవడానికి ఎంతకాలం పడుతుందో,

మూ: క్కలు...కట్టి...ప్పమనండి...

[తెర సగం జారుతుంది. పండితుడు, మంత్రి తప్ప, మిగత అందరూ నిష్క్రమించడం; చీకటి కావడం, మళ్ళీ కాగడాల వెలుగు. ఆ వెలుగులో ఉష నాట్యం, మళ్లా చీకటి, కొందరు జనం అటూ యిటూ నడవడం, వెలుగు, మళ్ళా చీకటి, వెలుగు—యివన్నీ జరుగుతూండాలి. పండితుడు, మంత్రి మూలగా కూర్చుని చుట్టూ గ్రంథాలని పరిశీలిస్తూంటారు. ఈసారి తెర లేచినప్పుడు,

వ్యక్తులందరూ, కొంత ముసలివాళ్లవుతారు. మెల్లిగా, మాట్లాడతారు.]

చ: లెక్కలు కట్టి చెప్పండి.

ప: ముందే కట్టివుంచాం మహారాజా. ఈ వందగ్రంథాలు చదవడానికి పన్నెండు సంవత్సరాలు పట్టవచ్చు.

చ: మహామంత్రీ, యుద్ధమునకన్నీ సిద్ధమైనవా? శత్రురాజుల కంఠకొవరము ఉణిచివెయ్యడానికి యీమారు నేనే స్వయముగా, యుద్ధభూమికి వొస్తున్నాను.

మం: మే మందరమూ లేమా ప్రభూ. నాలుగువేల గజబలం; పదహారువేల అశ్వదళం,...

చ: నాకు తెలుసు, శత్రువులను సంపూర్ణంగా ధ్వంసంచేస్తే గాని, నాకు శాంతి సమకూరదు.

పం: ప్రభూ, యీ వందగ్రంథముల మాట?

మూ: మా రాజుగార్ని విసిగించకండి. వొందగ్రంథాలకి వ్యవధిలేదు. పదింటిలో కుదించండి.

చ : చక్కటి యోచన.

పం: దానికి వొక సంవత్సరమైనా కావాలి ప్రభూ.

మూ: ఓ కానివ్వండి. ఈలోగా మా యుద్ధాలుకూడా ముగుస్తాయి.

మం: రాజా—పది సంవత్సరాల క్రితం, వెయ్యి గ్రంథాలు తెస్తిమి—వందలో యిమిడ్చి తెమ్మన్నారు,—తెస్తిమి—

చక్ర: ఇప్పుడు పదింటిలో కుదించి తెమ్మన్నాను. తేండి..

[తెర సగం జారుతుంది—అందరూ వెడతారు చీకటి. మళ్లా వెలుగు, ఆ వ్యక్తులే మళ్ళా వొస్తారు—తెర లేస్తుంది.]

చక్ర! చూశావా మూర్ఖుడా,—మన ప్రసన్నమల్లు శత్రుపక్షమైనాడు.

మూ: ఎందుకవరు ప్రభూ? ఆ పరిస్థితుల్లో నేనూ అవుతాను. వాళ్ల సేనాధిపతి చెల్లెల్ని తమరు చూళ్లేదు.

చక్ర: ఛీ పశువా—ఇది పరిహాసానికి సమయంకాదు.

మూ: అపరాధం స్వామీ—ఇది విజ్ఞానానికి సమయం. అదుగో పండితులవారికి పదేళ్ళాయిష్షు.

చక్ర: అమాయకుడా, వెయ్యేళ్ళాయిష్షు అనాలి.

మూ: కాదు స్వామీ. విజ్ఞానాన్ని పది పుస్తకాలలో కుదించి తెమ్మని ఆజ్ఞాపించారు; తెచ్చారు. అవుతే—నా బుర్ర మీద పదివెంట్రుకలు కూడా లేవు ప్రభూ.

చక్ర: మూర్ఖుడా నీ వయస్సెంత?

మూ: మీ దంతో వాదీ అంతే. అంటే యాభైఅయిదు. అందుకుగాను నేనూ వివాహమాడ నిశ్చయించాను.

చ: ఏమిటి? ఇంకా సంధ్యాదేవి నే? ఎంత నిశ్చలమైన, పవిత్రమైన ప్రేమ, నీది!

మూ: కాదు చక్రీ...సంధ్యాదేవి చీకట్లోకి జారింది. ఈమె పేరు నిశిరాత్రి.

చ: హ, హ—(నవ్వుతాడు) ఈ వయస్సులో నీకు పెండ్లేమిటి పేరిన తెలివి!

మూ: ఈ వయస్సులో తమకి యుద్ధాలేమిటి విర్రవీగిన వార్ధక్యం!

పం: ప్రభూ.—ఇదుగో మీరు కోరినట్లుగా పది పుస్తకాలు (తివాచీమీద పరుస్తాడు)

చ: మా కిప్పుడు పుస్తకాలకు వ్యవధిలేదు. మూర్ఖుడా మంత్రిగారిని రప్పించి, యుద్ధసన్నాహం చేయించు.

పం: స్వామీ—ఈ గ్రంథాల కుదింపులో మంత్రిగారి మెదడు చెడి మంచాన పడివున్నారు.

చ: యుద్ధానికి కావల్సింది మెదడుకాదు,—శరీరం. అహ హా హ—. (నవ్వుతూ) ఆ శరీరాన్ని రప్పించండి.

మూ: ఆహా, ఏమీ యీ చక్రవర్తి బుద్ధికుశలత. ఏ గ్రంథమూ చదవకయే యీ యుక్తిని సంపాదించిరి. ఆ పదిగ్రంథాలూ చదివితే, వీరు జయించేటందుకు శత్రువులే వుండరు కాబోలు పండితులవారూ!

పం: అందుకు సందేహమా!

[మంత్రి మూల్గుతో ప్రవేశిస్తాడు.]

మం: స్వామీ వొక విషాదవార్త.

చక్ర: విన్నాను. మీకు మెదడు చెడి మంచాన పడినారట.

మం: అది విధివ్రాత. అంతకంటె విషాదమైనవార్త. ఉష నిష్క్రమించినది.

మూ: హా—ఉష! గంధము చవిమూడక నే వీడ్కోలిస్తివా.

చక్ర: నిష్క్రమించడ మేమిటి?

మూ: లేచెళ్లడానికి రాజభాష ప్రభూ.

చ : హా—ఇంకేది దారి నాకు.

మూ: 'గోదారి' అన్నది జనవాక్యం.

చ: పో, కుంక !

మూ: నాకేది దారి?

పం: ప్రభూ—ఇదే మంచి సమయం గ్రంథపఠనానికి; ప్రేయసినుండి ఎడబాటు; బంధుకోటి పరాయిపక్షం; మూర్ఖునికి కూడ జ్ఞానోదయమయ్యే దివ్య సమయం.

చ: హా ఉష—తుదకిట్లు చేసితివే.

మూ: తుదకిట్లా చేస్తే ఏడవడం దేనికి? మొదటినుంచీ యిట్లాగే చేస్తోంది ప్రభో.

పం: పది పుస్తకాలు, పది వారాలు రాజా.

చ: ప్రసన్నమల్లు కంఠకొవర మణచాలి; ఉషని వధికి తీసుకురావాలి; అంతవరకూ నాకు శాంతిలేదు...మంత్రి, పండితుడా—ఈ పది పుస్తకాలలోని సారాంశం, వొక్క పుస్తకంలో క్లుప్తీకరించి తెండి.

పం: హా—ఇంకానా.

మం: (మూర్ఛపోతాడు.) హా.

మూ: రాజుగా రొక్కరే గనక ఒక్క పుస్తకం. ఉష కూడా వుంటే రెండింటిలోకి కుదించమందురు అంతేనా స్వామీ.

చ: పో. తుంటరీ—ముందు నీ అజ్ఞానాన్ని నా కరవాలానికి బలిచేస్తాను. (లేస్తాడు)

మూ: కత్తికోసం వెదుకుతున్నట్లున్నారు. అల్లా లోపలికి వెళ్ళి, కుడివైపుకు తిరిగి, తిన్నగా నడిచి మంటపం ద్వారా ఎడమవైపుకు తిరిగి...

చ: నోరుమూయుము. (మీదికొస్తూ లోపలికెళతాడు)

మూ: బాబో...(చక్రవర్తి, పండితుడు యిరువైపులా వెళతారు)

"చలి, చలి, చలి.
కరవాలానికి బలి—
వార్ధక్యంలో ప్రేమకి వెలి.
ప్రేమకి యుద్ధం బలి,
చలి, చలి; చలి.
చలిమంటకి మరీమరీ చలి
యుద్ధానికి శాంతి అంతిమబలి—
ఉషోదయం, సంధ్యారాగం
మండి చచ్చిన మిట్టమధ్యాహ్నం
చీకటి కామం,
అంతిమ అజ్ఞానం.

[తెర సగం జారుతుంది. కొంచెంసేపు అంతా చీకటి. అందులోనుంచి, మూర్ఖునిపాట మాత్రం వినబడుతూ వుంటుంది. ఈ వ్యవధిలో రంగం మారుతుంది. వెలుగొచ్చేటప్పటికి, చక్రవర్తి మంచంమీద పరుంటాడు. తెర లేవాలి.]

చ: ఇక నేను బ్రదకను మూర్ఖుడా—నా ఆత్మకి శాంతినిచ్చే దివ్యసందేశం, ఏ గ్రంథంలోనైనా వుంటే చదివి వినిపించవూ. (మూల్గుతాడు).

మూ: మనోవ్యాధికి మందులేదు, మహారాజా—

చ: నాకీ ప్రపంచంతో నిమిత్తం, ఉషాకన్యతోనే పోయింది పశుతుల్యుడా. సామంతులు స్వతంత్రులై రాజ్యాన్ని విచ్ఛిన్నం గావించారు. ఇక నాకు మిగిలిందేమిటి?

మూ: మీకు మిగిలింది మిమ్మల్ను గురించిన చింత. ఈరకం ఆధ్యాత్మిక చింతనకూడా వో రకం మనోవ్యాధే ప్రభూ. ఆచింతని దైవంకూడా వారించలేడు.

చ: నీది నాస్తికత్వం.

మూ: బాహ్యప్రపంచంలో, ప్రక్రియలు వెదకడమే మూర్ఖత్వం. బాహ్యప్రపంచాన్ని లోబరుచుకున్న వొక శక్తిగా దైవాన్ని అన్వేషించకపోవడమే నాస్తికత్వం. అదొక్కటే యథార్థం.

మం: తమరు తేరుకోవాలి మహారాజా—వైద్యులేమీ భయం లేదంటున్నారు. ఇది వార్ధక్యంలో ప్రాప్తించే మాంద్యం. వేరు వ్యాధి కాదు.

చ: నాకీ వైద్యులలో నమ్మకంలేదు.

మూ: స్వామీ—గాడిదకు పశువైద్యునిలో నమ్మకం లేకపోయినా, చికిత్స పొందుతుంది కదా!

మం: పశువా! ఇప్పుడా పరిహాసం! ప్రభూ విశ్రాంతి తీసుకోండి.

చ: నాకు ఆ ఫలానా రాజుని హతంచేసేవరకూ శాంతిరాదు. ఉష వాడి స్వాధీనంలో వుందిట. అయ్యో, నొప్పి, బాధ!

మం: స్వామీ, మీరు కోరినట్లుగా మూడుసంవత్సరాలు కష్టించి, మన పండితులవారు, ప్రపంచంలోని విజ్ఞానాన్నంతనీ వొక చిన్ని గ్రంథంలోకి యిమిడ్చి సిద్ధంచేశారు. తెప్పిస్తాను. ఎవరక్కడ? (చప్పట్లుకొడతాడు)

మూ: ఇక్కడ అజ్ఞానాంధకారం ప్రభూ.

మం: మూర్ఖుడా, ధనంజయ పండితుణ్ణి ప్రవేశపెట్టు.

మూ: చిత్రం. (చిత్తం బదులుగా అనడం.)

[మంత్రి, రాజుగారికి సపర్యలు చేస్తుంటాడు. మూర్ఖుడు పాడుకుంటూ వెడతాడు]

"రాజుకి చిత్తం, రాణీకి చిత్రం,
మహామంత్రికి ప్రాయశ్చిత్తం
కూలీకి విత్తం, పండితునికి పాత్తం
జగత్తంతా వల్లకాటిలో ఆయత్తం,
ఏసు వేసుకున్న మేకుల శయ్య
సోక్రటీస్ విషం తీసుకున్న విషమసమస్య
వాల్మీకి కదిపిన కోతులపుట్ట
వేమన విప్పిపారేసిన విద్యావస్త్రం
మార్కస్ అరీలియస్, షేక్స్‌పియర్, షా,
మాంటెయిన్, మాటర్‌లింక్,
కాళిదాసు, భవభూతి, ఒమార్, కన్ఫ్యూసియస్,
అందరూ కలిసి కట్టిన గాలిమేడ—
టాగూర్, ప్లేటో తుడిచిన మేడలో అద్దం
మహాత్ముడు వేసిన రాయికి పగిలిన సత్యం
చివరికి కూలీకి పాత్తం, కవికి విత్తం
స్మశానవాటిక స్వర్గంలో ఆయత్తం."

చ: అయ్యో, బాధ—మంత్రి, యుద్ధభూమినుండి వార్తలేమి?

మం: ప్రభూ, తమరు శాంతించండి. శత్రువులు రాజీకి వొచ్చారు. దేశానికి శాంతి సమకూరింది.

చ: నా కంతా చీకటిగావుంది. వెలుగు కావాలి.

పం: ఇదుగో స్వామీ, గ్రంథం. పఠించమంటారా?

చ: ఇప్పుడు నాకు చదివేటందుకు వోపిక లేదు; వినేటందుకు మనస్సూ లేదు.—నేను వెళ్ళిపోతున్నాను. అందులో వున్న సందేశం వొక్క వాక్యంలో చెప్పండి—...విని సంతోషిస్తాను. తొందరగా...అయ్యో, అమ్మో...

పం: ఒక్క వాక్యంలోనా—ఒక్క పదినిమిషాలు వ్యవధి నిప్పించండి రాజా... తెలియపరుస్తాను.

చ: ఈ ప్రాణి కదినిమిషాలు నిలవలేదు జ్ఞానబోధ చెయ్యండి. త్వరగా కానివ్వండి. ఈ జగత్తంతా ఏమిటి? ఎందుకు? మన మెవరం? త్వరగా...ధనంజయా...

ధం: (త్వరితంగా పుటలు తిరగవేస్తూ, గొంతు సవరించుకుని)

ఇదుగో...ఈ జీవితం...

మూ: మహారాజా—ఈ గ్రంథంలో వున్నది విజ్ఞానం. మీకుండవల్సింది జ్ఞానం. అది స్థూలజగత్తులో లేదు స్వామీ. నే నేనాడో చెప్పాను. మీ హృదయంలోనే వుంటుంది.

చ: ఆ...హా...అయ్యో. నే...(పిచ్చిగా నవ్వుతాడు)

మం: అయ్యో. మహారాజు స్పృహలో లేరు. వైద్యుని పిలిపించండి.

చ: మన మెవరం? హాహా...ఎవరం?

(మూర్ఖుడు మెల్లగా పాడుతుండగా, తెర పూర్తిగా జారుతుంది)

మూ: ఎవరం? ఎవరం? మన మెవరం?
ఆత్మకి అనంత జాగరం...
వెలుగునీడని వెదకే అంధత్వం
దైవంచాటుని ఘోర పశుత్వం
ఎవరం? ఎవరం? మన మెవరం?
మూడూ, గుడ్డా, కత్తిన కొంపా,
పిల్లా, మేకా, శనివారం సంబరం
ఇంతే ప్రభుత్వం.
తరతరాల సంతానం సంతాపం
ప్రపంచతత్వం.
అడక్క పెట్టింది నీలో మిగిలిన జ్ఞానం
అందర్నీ అడుక్కుతిన్నది విజ్ఞానం
అంతిమ అజ్ఞానం